Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
21-9-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 321

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

### హైడ్రాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం

### ధరణి, రుణమాఫీ తదితర అంవాలపైనా చర్చ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ మంత్రివర్గ సమావేశం శనివారం సాయంత్రం జరుగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగున్న ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చకు రానున్నా యి. ముఖ్యంగా హైడ్రాకు సంబంధిం సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నది.

- మిగతా 2వ పేజీలో

## ఓటుకు నోటు కేసు...

# బదిలీ కుదరదు

### ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు

### కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు

### ఎసిబికి ఆదేశాలు ఇచ్చిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలాగే సిఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత



- మిగతా 2వ పేజీలో



## శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి

### ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఆరా

### నివేదిక ఇవ్వాని కోరని జెపి నడ్డా

**న్యూఢిల్లీ (క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తాజాగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో

మిగతా 2లో



## జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్

### అత్యాచారం అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్ట్

### కోర్టు ఆదేశాలతో చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జానీ మాస్టర్‌కు అక్టోబర్ 3 వరకు రిమాండ్ విధిస్తూ ఉప్పర్‌పల్లి కోర్ట్ తీర్పునిచ్చింది. మొత్తం 14 రోజులు రిమాండ్ విధిస్తున్నట్టు న్యాయస్థానం వెల్లడించింది. తన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న 21 ఏళ్ల యువతిపై జానీ మాస్టర్ అత్యాచారం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతని రిమాండ్ రిపోర్టులో అత్యాచరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలుస్తోంది. కోర్టు ఆదేశాలతో పోలీసులు ఆయనను చెంచలగూడ జైలుకు తరలించనున్నారని తెలుస్తోంది.

మిగతా 2లో

## హైడ్రా బుల్‌డోజర్లకు

# పెరిగిన స్పీడ్

### సుచిత్రలో నాలా ఆక్రమణ కూల్చివేత

### హుస్సేన్ సాగర్ ఆక్రమణలపై తదుపరి దృష్టి

### హుస్సేన్ సాగర్ చుట్టూ కట్టడాలపై ఫిర్యాదులు

### జలవిహార్ చట్టబద్ధంగానే ఉందన్న డైరెక్టర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను కంటోన్మెంట్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రక్షణ శాఖ భూముల్లో నిర్మించినందునే వీటిని కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంటోన్మెంట్ పరిధిలోని సుచిత్ర మార్గంలో నాలా ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తూ కొందరు దుకాణాలు నిర్మించారు. ఈ నిర్మాణాల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందవుతోందని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించు కోలేదు. దీంతో బుల్డోజర్లతో రంగంలోకి దిగిన అధికారులు దుకాణాలను నేలమట్టం చేశారు. కాగా, హైదరాబాద్ నగరంలో నాలాలు, చెరువులను ఎంతటివారు ఆక్రమించినా వదిలేది లేదని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

మిగతా 2లో

## సొంత మనుషులకు అమృత్ టెండర్లు

### నిజాలు నిగ్గు తేల్చాలన్న కెటిఆర్

### కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రికి లేఖ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అమృత్ టెండర్ల అంశంలో అవినీతి జరిగిందంటూ ఆరోపిస్తూ కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు మనోహల్‌లాల్ కట్టర్,. టోచన్ సాహూలకు కేటీఆర్ లేఖ రాశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత బావమరిది సృజన్‌రెడ్డికి, తమ్ముడి కంపెనీలకు అర్హతలు లేకున్నా కాంట్రాక్టులు కట్టబెట్టారని కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. వందల కోట్ల రూపాయల కాంట్రాక్టులను అప్పనంగా దక్కించుకున్న సీఎం కుటుంబీకుల వ్యవహారంపైన నిజాలు నిగ్గు తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గత తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో జరిగిన టెండర్ల తాలూకా సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొక్కిపెడుతుందని ఆరోపించారు.

## కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

### తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది

### కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు

### టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది

### మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు

**ముంబయి, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు.



మిగతా 2లో

## కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు

### భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమా

### ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్నే కొనసాగించాం

### డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట

### మీడియా సమావేశంలో మాజీ సిఎం జగన్ ఆగ్రహం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు.



## కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలేది లేదు



### లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశారు

### ఆగ్రహం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

**ఒంగోలు, (క్రైమ్ మిర్రర్):** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తాజాగా మద్దిరాలపాడులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలపై కన్నెర్ర జేశారు. ఎంతటి దారుణాలకు పాల్పడ్డారో ప్రజలకు వివరిస్తూనే..

మిగతా 2లో




# హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్



(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఇదే బాటలో కంటోన్మెంట్ కూడా అక్రమ కొట్టడాలపై చర్యలు ప్రారంభించడం గమనార్హం. ఇదిలావుంటే హుస్సేన్ సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేశారని, జలవిహార్ వ్యర్ధాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే అంటూ వస్తున్న ఆరోపణలపై జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జలవిహార్ పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా తమకు 12.5 ఎకరాల స్థలానికి కేటాయించిందని.. అందులోనే వాటర్ పార్కును ఏర్పాటు చేశామని వెల్లడించారు. తమకు భూమిని కేటాయించిన తర్వాత కోర్టు కేసుతో ఆలస్యంగా 2007 నుంచి యాక్టివిటీ ప్రారంభించామని తెలిపారు. హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇక్కడ కార్యకాలపాలు జరుగుతుందని జలవిహార్ డైరెక్టర్ పేర్కొన్నారు. మా కంపెనీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.. ఇప్పుడు ఫిర్యాదు చేసిన వాళ్లకు కూడా పూర్తి వివరాలు తెలియకపోయి ఉండవచ్చు..

వారు కూడా వచ్చి ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలన చేసుకోవచ్చు.. హైడ్రా ప్రభుత్వ విభాగం కాబట్టి వారు వచ్చి ఎలాంటి పరిశీలనలు చేసినా మేము పూర్తిగా సహకరిస్తాం.. ఇక్కడ ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హుస్సేన్ సాగర్‌లో కలపడం లేదు. సీవేజ్ ట్రీట్మెంట్ చేసి వాటర్ బోర్డ్ లైన్ లో కలుపుతున్నాం. చెత్తను కూడా సరైన పద్ధతిలో డిస్పోస్ చేస్తూ వాటన్నింటికీ ఫీజులు చెల్లిస్తున్నాం.. ఇక్కడ జరిగిన నిర్మాణాలు కూడా హెచ్ఎండీఏ అనుమతుల మేరకు మాత్రమే చేపట్టాం. ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేవు అన్ని సక్రమంగా చెల్లిస్తున్నాం. మొదటి దశలో ఐదేళ్లు ఆలస్యం అయిన అంశం మాత్రమే పెండింగ్లో ఉంది‘ అంటూ జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పష్టం చేశారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేశారు. హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరికిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007 లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్ధాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో జలవిహార్‌కు సంబంధించి ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా తదుపరి టార్గెట్‌గా జలవిహారం నిలిచింది.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి

(మొదటి పేజీ తరువాయి)

నడ్డా మాట్లాడుతూ నేను సీఎం చంద్రబాబుతో మాట్లాడాను. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పాను. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటాం. ఇప్పటికి నివేదికే కోరాం అని తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై మరో కేంద్ర మంత్రి బండి సంజయ్

కూడా స్పందించారు. ఇది ఏమాత్రం క్షమించరాని నేరమని ఆయన అభివర్ణించారు. అదే సమయంలో ఈ వ్యవహారంలో మత కోణం ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. బోర్డులో అన్యమతస్తుల కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయిందన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై భాజపా సీనియర్ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. ఇది ప్రజల విశ్వాసంపై నేరుగా జరిగిన దాడి. వారి నమ్మకాన్ని వమ్ముచేయడమే. పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర ఇది. కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. దీనికి కారకులను కఠినంగా శిక్షించాలి. ఇది ఏమాత్రం క్షమించరాని నేరం అని వ్యాఖ్యానించారు. 'వైకాపా ప్రభుత్వంలో హయాంలో అపవిత్రంగా లడ్డూలు తయారు చేశారు. వాటిల్లో వినియోగించిన ముడిసరకులు నాణ్యమైనవి వాడకపోవడం ఒక ఎత్తు.. అపవిత్రమైనవి వాడటం మరో ఎత్తు. తితిదే పరీక్షలు చేయించగా ఈ విషయం నిర్ధారణయింది’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం స్పష్టం చేశారు. తిరుమలలో ఇప్పటికే ఈ విషయంలో మార్పులు చేశామన్నారు. లడ్డూ తయారీలో నాణ్యమైన నెయ్యి వాడుతున్నామని.. దీంతో లడ్డూ నాణ్యత మెరుగుపడిందని చెప్పారు. దీన్ని మరింత మెరుగుపరుస్తామని, తిరుపతిని ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో నాసిరకం వస్తువులతో పాటు జంతువుల కొవ్వు వినియోగించారనే ఆరోపణలతో చెలరేగిన దుమారంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీ స్పందించారు. దిల్లీలో జరుగుతున్న గ్లోబల్ ఫుడ్ రెగ్యులేటరీస్ సమ్మిట్‌కు హాజరైన ఆయన.. ఈ అంశంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ‘ ఇది చాలా తీవ్రమైన విషయం. అందరినీ ఆందోళనకు గురిచేసే అంశం. ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం. ఏపీలో సీఎం చెప్పినట్లు ఇది చాలా తీవ్రమైనది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలి. ఆ తర్వాత తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## సొంత మనుషులకు అమృత్ టెండర్లు

అమృత్ పథకంలో జరిగిన ప్రతీ టెండర్, పనులు దక్కించుకున్న కంపెనీల వివరాలను బహిర్గతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన ప్రతీ టెండర్‌ను సమీక్షించి, ఈ చీకటి టెండర్లను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరారు. వెంటనే టెండర్ల తాలూకా ప్రతీ సమాచారాన్ని ప్రజల ముందు పారదర్శకంగా ఉంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అర్హతలు లేకున్నా అమృత్ టెండర్లు దక్కించుకున్న కంపెనీలపైనా ఎంక్వయిరీ వేయాలన్నారు కేటీఆర్. ఆరు నెలలుగా ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేసినా, స్పష్టత ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ స్పందించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కేంద్రానికి కూడా భాగస్వామ్యం ఉందని ప్రజలు నమ్మాల్సి వస్తుందన్నారు.

## జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

జానీ మాస్టర్‌పై ఫోక్స్ యాక్ట్ కింద కేసు నమోదవడంతో రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆయన తరఫు న్యాయవాది బెయిల్ పిటిషన్ వేయనున్నారని సమాచారం. జానీ మాస్టర్‌పై నమోదైన అత్యాచారం కేసులో దర్యాప్తు వేగం పుంజుకుంది. శుక్రవారం ఉదయం పోలీసులు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జాయ్ హాస్పిటల్లో వైద్య పరీక్షలు చేపించారు. అనంతరం ఆయనను రాజేంద్రనగర్ సీసీఎస్‌కు తరలించారు. అక్కడి నుంచి ఉప్పర్‌పల్లి కోర్టుకు తీసుకెళ్లి జడ్జి ముందు ప్రవేశపెట్టారు. గురువారం గోవాలో అరెస్ట్ చేసి హైదరాబాద్ తరలించారు. జానీని ప్రశ్నించేందుకు సమయం దొరక్కపోవడంతో పోలీసులు కస్టడీకి కోరే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. తన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేసిన 21 ఏళ్ల యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డట్టు జానీ మాస్టర్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు ఆయనపై అత్యాచారం కేసు నమోదయింది. కేసు విషయం తెలుసుకొని ఆయన పరారయ్యారు. బెంగళూరు గుండా గోవా వెళ్లారు. రంగంలోకి దిగిన పోలీసులు గోవాలో ఉన్నట్టు ట్రాక్ చేసి అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు గోవాలో గురువారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని.. హైదరాబాద్ తీసుకొచ్చారు. జానీ మాస్టర్‌పై ఈ నెల 15న రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో లైంగిక వేధింపులకు సంబంధించి జీరో ఎఫ్ఐఆర్ నమోదయింది. అదే రోజున నార్సింగ్ పోలీసులు మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం బాధితురాలి వాంగ్మూలాన్ని సేకరించారు.

## కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను

# ఓటుకు నోటు కేసు...బదిలీ కుదరదు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

హైడ్రా చట్టబద్ధతపై కేబినెట్‌లో మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. హైడ్రాపై వెంటనే ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం ఉంది.రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు ఉన్న విశేష అధికారాలు హైడ్రాకు ఇవ్వడంపై కేబినెట్ చర్చించునుంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకు హైడ్రాకు సర్వాధికారాలు ఇచ్చేలా కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైడ్రాకు ప్రత్యేక పోలీస్ స్టేషన్, అధికారుల కేటాయింపు పై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అలాగే మరికొన్ని అంశాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. ధరణి కమిటీ చేసిన 54 సిఫారసులపైనా చర్చించి, అమలుపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. బీసీ కులగణన పై చర్చ జరుగనుంది. పలు విశ్వవిద్యాలయాలకు కొత్త పేరు పెట్టడంపై కూడా మంత్రిమండలిలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీకి ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయుడు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు.. అలాగే ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేస్తున్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని సర్కార్ ఇప్పటికే నిర్ణయించింది. ఈ మూడింటికీ మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది.

### కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలేది లేదు

.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోను. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశాడు. కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారు. శ్రీవారి ప్రసాదంలో ఇష్టానుసారం పదార్థాలు వాడారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో.. తిరుమలలో దర్శనాలు, భోజనాలు సరిగా లేవు. క్షమించరాని నేరం చేశారు. వదిలిపెట్టేది లేదు. తిరుమలలో సంపూర్ణ ప్రక్షాళన మొదలుపెట్టాం అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏమీ తెలియని ఎ1, ఎ2 నా పాలన గురించి మాట్లాడుతున్నారు. పాలన గురించి వీళ్లని అడిగి నేను తెలుసుకోవాలా? తప్పు చేయలేదు.. టెండర్ పిలిచానని జగన్ చెబుతున్నాడు. రూ.320 కే కిలో నెయ్యి వస్తుందంటే ప్రభుత్వం ఆలోచించవద్దా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

## కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు

(మొదటి పేజీ తరువాయి)

డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఖండించారు. ఒక సీఎం ఇలా అబద్దాలు ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన జగన్.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగినట్లు వంద రోజుల తరువాత ఎందుకు బయటకొచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే కల్తీ జరిగినట్లు తేలిందన్నారు. దశాబ్దాలుగా లడ్డూ తయారీ విధానంలో ఒకే పక్రియ కొనసాగుతోందన్నారు.100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోయారని.. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్త వివాదాన్ని తెరమీదకు తీసుకువచ్చారని జగన్ ఆరోపించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి కల్తీ అయ్యిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు కట్టుకథ అని అన్నారు. చంద్రబాబు హయాంలోనూ క్వాల్గి÷ అవ్వని నెయ్యిని రిజెక్ట్ చేశారని జగన్ గుర్తు చేశారు. నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని చెప్పడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. శాంపిల్స్ క్వాలిఫై అని రిపోర్ట్ వచ్చిన తరువాతే నెయ్యి ట్యాంకర్‌ను తిరుమలకు పంపిస్తారని జగన్ వివరించారు. ప్రతి విషయంలోనూ డైవర్షన్ పాలిటిక్సే కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వం తీరుపై జగన్ విమర్శలు గుప్పించారు. ఆటవిక పాలనపై ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే మదనపల్లి ÷ల్స్ దగ్ధం పేరుతో డైవర్షన్ చేశారని.. స్కాముల్లో తనను అరెస్ట్ చేశారంటూ ఐఏఎస్, ఐపీఎస్‌లను వేధిస్తున్నారని జగన్ ఆరోపించారు. ముంబై నుంచి హీరోయిన్‌ను తీసుకొచ్చి మరో డైవర్షన్‌కు తెర తీశారని జగన్ ఆరోపించారు. భగవంతుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం ఏంటని అన్నారు జగన్. లడ్డూ తయారీ చేసే నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ అని అన్నారు. ఇంతటి నీచమైన పనిని ఎవరైనా చేస్తారా? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఇలా పచ్చి అబద్దాలు చెప్పడం ఏంటన్నారు. ప్రతి 6 నెలలకు ఓసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని.. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేదన్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని జగన్ స్పష్టం చేశారు.




# కాళేశ్వరంపై ప్రభుత్వం కట్టుకథలు

## నిండుకుండలా మల్లన్న సాగర్: హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్20(ఆర్ఎన్ఎ):కాళేశ్వరం డిజైనింగ్ సరిగా లేదని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూస్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆయన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన



ప్రశ్నించారు. కాగా మల్లన్నసాగర్ జలాశయాన్ని పార్టీ కార్యకర్తలతో కలసి పరిశీలించారు. అయితే అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు.

# రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

## ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116, విద్యుత్ శాఖ సింగరేణి కు సంబంధించి 51, ఎస్సీ సంక్షేమంకు సంబంధించి 46, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 45, హోం శాఖ కు సంబంధించి 28 ఇతర శాఖలకు సంబంధించి 115 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# సింగరేణి కార్మికులకు దసరా బోనస్

## రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించిన ప్రభుత్వం

## ఒక్కొక్కరికి లక్షా 90వేల బోనస్ ప్రకటన

## ఒప్పంద కార్మకులకు 5వేల చొప్పున బోనస్

## వివరాలు వెల్లడించిన డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దసరా పండుగకు ముందుగానే సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే లాభాల్లో వాటా కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సింగరేణిది కీలక పాత్ర అని.. లాభాల్లో వాటాను దసరా ముందు కార్మికులకు అందిస్తున్నామన్నారు. కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1.90 లక్షల చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనస్ ప్రకటించారు. దసరా ముందు లాభాల్లో వాటా పంచి కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకోసం రూ.796 కోట్లు కేటాయించామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన మేరకు సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం అని అన్నారు. 2023-24 ఏడాదిలో సింగరేణికి రూ.4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.90లక్షలు బోనస్ వస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కంటే రూ.20వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు.



అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రూ.4,701 కోట్ల రూపాయల్లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.6 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ప్రభుత్వానికి తలమానికమని, సింగరేణి ఉత్పత్తిని పెంచుతూ ఇతర రాష్ట్రాలకు కూడా బొగ్గు ఎగుమతి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణిని విస్తరిస్తూ కొంత పెట్టుబడి పెట్టే నిర్ణయాన్ని కూడా తీసుకున్నామన్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని.. తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు బోనస్ అందిస్తామన్నారు. లాభాలు కార్మికులకు పంచుతున్నామన్నారు.ఇదిలావుంటే రద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి ఉద్యోగులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. సింగరేణి కార్మికులు తమ ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లను తెలంగాణ సీఏ సహాయనిధికి విరాళంగా ఇచ్చారు.

# కౌలు రైతులను నిండా ముంచారు

## వారికి ఇచ్చిన హామీలపై మాట తప్పారు

## బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. ఊజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ?నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.



# సిఎం సహాయనిధికి పలువురు విరాళాలు అందచేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నంనకు చెందిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ వెంకట్ రావు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసారు. అలాగే వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిఆర్టి జ్యువెలర్స్ అధినేత జితేందర్ అందజేసారు.

# 80 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఓ వృద్ధురాలిపై అత్యాచారం జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగుచూసింది. మేడ్చల్ మండలం బండ మాదారం గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు ఆ వృద్ధురాలిని వైద్య పరీక్షల నిమిత్తం 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఇద్దరు యువకులు పరారీలో ఉండగా.. స్థానికులు ఓ వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అదే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

# మీ పైనే భారతీయ పోలీసింగ్ ఆధారపడివుంది

## సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారింది

## ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలి

## ఐపీఎస్ పాసింగ్ ఔట్ పెరేడ్ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిత్యానందరాయ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారతీయ పోలీసింగ్ భవిష్యత్ మీ పైన ఆధారపడి ఉందని యువ ఐపిఎస్‌లతో కేంద్రమంత్రి నిత్యానందరాయ్ అన్నారు. సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారిందని కేంద్ర మంత్రి అన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీతో అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ క్రైమ్‌ను కట్టడి చేయడానికి కృషి చేయాలన్నారు. సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్స్ ద్వారా కేసులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. నేషనల్ పోలీస్ అకాడమిలో 76వ బ్యాచ్ ఐపీఎస్ పాసింగ్ ఔట్ పెరేడ్ కార్యక్రమానికి కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐపీఎస్‌ల గౌరవవందనాన్ని కేంద్రమంత్రి స్వీకరించారు. అనంతరం కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ ఐపీఎస్ లకు అభినందనలు తెలియజేశారు. కఠిన శిక్షణ పూర్తి చేసుకుని... దేశ సేవ చేయడానికి వెళ్తున్న ఐపీఎస్‌లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ పోలీసింగ్ భవిష్యత్ మీ పైన ఆధారపడి ఉందని అన్నారు. నేరస్తులను పట్టుకొని వారికి తొందరగా శిక్షలు పడేలా చూడాలన్నారు. కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కోవిడ్ టైమ్ లో పోలీసుల సేవ గొప్పది అని కొనియాడారు. భారత పోలీస్ సేవను అత్యున్నత స్థానంలో నిలబెడతారనే నమ్మకముంది అని కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ పేర్కొన్నారు. కాగా.. నేషనల్ పోలీస్ అకాడమిలో 76వ బ్యాచ్ ఐపీఎస్ పాసింగ్ ఔట్ పెరేడ్ ఘనంగా జరిగింది.

# కాళేశ్వరంపై జస్టిస్ పీసీఘోష్ విచారణ

## ప్రభుత్వం నుంచి వివరాలు కోరిన కమిషన్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరంపై న్యాయ విచారణను జస్టిస్ పీసీఘోష్ కమిషన్ వేగవంతం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాలతో సహా క్యాబినెట్ రూల్‌బుక్ అందజేయాలని ప్రభుత్వాన్ని కమిషన్ కోరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసిన ఇంజినీర్ల వివరాలను నీటిపారుదలశాఖ కోరింది. 2015 నుంచి ఇప్పటివరకు పనిచేసిన చీఫ్ ఇంజినీర్లు, ఎస్ఈలు, ఈఈ, డీఈఈ, ఏఈఈ, ఏఈల వివరాలను వెంటనే ఇవ్వాలని ఈఎన్సీ(పరిపాలన)కి సూచించింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ అదనపు కార్యదర్శి ఎన్.శంకర్ ఆదేశాలు జారీ చేశారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక నేపథ్యంలో ఈ వివరాలు అడిగినట్లు తెలిసింది. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలో ఓ బ్లాక్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీ నేపథ్యంలో ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించిన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్.. ఇందులో భాగస్వాములైన ఇంజినీర్లు, అధికారులను విచారించి అఫిడవిట్లు తీసుకుని, వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేపట్టారు. తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చ్ ల్యాబొరేటరీకి చెందిన ఆరుగురు అధికారులను శుక్రవారం క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు.

క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4 శనివారం 21-9-2024

## ఎడిటోరియల్



# నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు





అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఇటీవలి ఎన్నికల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరిగింది. నిరంకుశంగా పాలించి, అప్పులను మిగిల్చిన నేతల్లో పాశ్చాత్తాపం కానరావడం లేదు. వీరి పాలన దేశానికి ఓ హెచ్చరిక కావాలి. ప్రజలు క్షేత్రంగా చేసుకుని పాలన చేయాలి.

ప్రజాగ్రహంలో ఎన్టీఆర్ లాంటి వారు కూడా కొట్టుకు పోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ద తీసుకున్నందుకు యమూల్యం చెల్లించుకుంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. ఇప్పుడు ఆయనకే ఉనికిలేకుండా పోయింది. ఇక తెలంగాణలో తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ఇంతటి విపత్కర ఎదుర్కో వాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. విపక్షాలు పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ కనిపించింది. రేవంత్ రెడ్డిని ప్రత్యమ్నాయ నేతగా చూసి ఎన్నకున్నారు. అయినా కెసిఆర్ ఆయన కుటుంబ పార్టీలో మార్పు కానరావడం లేదు. ఎపిలో కూడా అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు టిడిపి ప్రబుత్వం అరాచకం చేస్తోందని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు ఓటుతో పక్కకు తప్పించడంతో కళ్లు బైర్లు కమ్మాయి. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు జగన్ పలవరిస్తున్నారు. బెంగాల్లో కమ్యూని స్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ది ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులు తున్నాయి. కర్నాటకలో బిజెపి పాలనలను ఈసడించుకున్న ప్రజలు అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోడీకి ప్రజలు గట్టి దెబ్బనే కొట్టారు. గతంలో 320 సీట్ల వరకు సంపాదించిన బిజెపి 240 సీట్లకు పరిమితం అయ్యింది. ఎన్‌డిఎ మిత్రపక్షాల ఊతకర్రతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ లేదా జగన్ తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేసి దివాళా తీయించారు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో ఇద్దరు నేతలు విఫలమవుతున్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలనిఉ నిర్లక్ష్యం చేశారు. పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇది గమనించి వారినే దూరం పెట్టారు. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదని రుజువు చేశారు. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉచిత హామీలను పక్కన పెట్టి పాలన సాగించాలి.

# మన్నేరు, బుడమేరు రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి !

**వరదల వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు ఎంతగానో నష్టపోయాయి. ప్రజలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. ఇప్పటికీ వారంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. బిక్కుబిక్కుమంటూ గడుపుతురు. సర్వస్వం కోల్పోవడం తో దానిని పూడ్చుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు. ఉన్న సర్టిఫికెట్లు, నగదు సహా అన్ని సామాన్లు అటు మున్నేరు, ఇటు బుడమేరులో కొట్టుకు పోయాయి.**

తిండిగింజలు సైతం లేకుండా వరదల కారణంగా కొత్త జీవితం ప్రారంభించారు. కొత్త జీవితాన్ని ప్రారంభించిన వీరికి ప్రభుత్వాలు అండగా నిలవాలి. స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సాహం అందించాలి. తాజాగా ఎపిలో ప్రభుత్వం ప్రకటించిన సాయం ఏ మూలకు సరిపోదు. ఇల్లు కొట్టుకు పోయిన వారికి ఇల్లు వెంటనే నిర్మించి ఇవ్వాలి. వస్తువులు కొనుక్కునేందుకు ఎంతోకొంత ధనసాయం అవసరం. అలాగే ఓ ఆరు నెలల పాటు జీవనం గడపాలన్నా వారికి ప్రత్యేక పెన్షన్ లాగా ఇంటికి ఓ 25 వేలు ఇస్తే తప్ప బతకలేరు. దీనిపై ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. అలాగే భవిష్యత్‌లో మళ్లీ మున్నేరు, బుడమేరు పొంగవని చెప్పలేం. వాటిని అడ్డుకునేలా కొత్త ప్రణాళికలు ఉండాలి. గతంలో చేపట్టిన ప్రణాళికలను ముందుకు వేసుకుని, కొత్త ప్రణాళికలతో వరద ముంపు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. గతనెలలో వాయుగుండం ప్రభావంతో కురిసిన కుండపోత వర్షాలకు విజయవాడ,ఖమ్మం నగరాలు అతలాకుతలం అయ్యాయి. ఎపిలోని ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, బాపట్ల, ఏలూరు జిల్లాలను వరదలు ముంచెత్తాయి. కృష్ణా నదికి ఎన్నడూ లేనంతగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద రాగా, అదే సమయంలో బుడమేరకు 43 వేల క్యూసెక్కుల వరద వచ్చింది. బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు మూడు చోట్ల గండ్లు పడడంతో విజయవాడ నగరంలో 31 వార్డులు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. విజయవాడ పరిసర గ్రామాలు, కృష్ణా నది కట్ట లోపల గ్రామాలు ముంపుకు గురయ్యాయి. ప్రభుత్వ లెక్క ప్రకారం ఏడు లక్షల మంది వరద ప్రభావానికి గురయ్యారని, ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, బాపట్ల, ఏలూరు జిల్లాలలో 5.67 లక్షల ఎకరాల పంటలు నీట మునిగాయని పేర్కొంది. ఓరకంగా చెప్పాలంటే బుడమేరుపై పాలకుల నిర్లక్ష్యం ఈనాటిది కాదు. వరద ప్రమాద నివారణకు బుడమేరుపై చర్యలు అవసరమని ఎప్పుడో చెప్పారు. ప్రభుత్వం ఆ సూచనల అమలు చేయకపోవడంతో ఇప్పుడీ పరిస్థితి ఏర్పడింది. 1977-78 కాలంలో తిరిగి తీవ్రమైన వరదలు వచ్చాయి. వరదలు నివారణకు ప్రణాళిక రూపొందించినా అదీ అమలుకు నోచుకోలేదు. 1986లో శ్రీరామకృష్ణయ్య కమిటీని నియమించారు. ఆ చర్యలను తీసుకోని పక్షంలో విజయవాడ నగరానికి వచ్చే ముంపు గురించి హెచ్చరించారు. ఆ కమిటీ సూచనలు అమలుకు పూనుకోలేదు. ఇలా ఎప్పటికప్పుడు నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన ఫలితమే ఈ దుస్థితి అని గుర్తించాలి. ముంపు నివారణకు ప్రధానమైన రాయనపాడు నుండి రామవరప్పాడు వరకు స్ట్రెట్ కట్ నిర్మాణంగాని, బుడమేరు నుండి కృష్ణా నదికి మరొక డైవర్షన్ ఛానల్ నిర్మాణం గానీ, విజయవాడ నగరంలో కట్టల అభివృద్ధి చర్యలుగాని చేపట్టలేదు. వెలగలేరు ఎగువ ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టలేదు. బ్రహ్మయలింగం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసే పనులు చేపట్టినప్పటికి మధ్యలోనే నిలిపివేశారు. పైగా విజయవాడ నగరంలో బుడమేరుకు కట్టల లోపల అపార్ట్‌మెంట్లు, కాలనీలు ఏర్పాటు అయ్యాయి. వరద కట్టలు శిథిలావస్థకు చేరుకున్నాయి. విజయవాడలో విస్తరించిన పేదల కాలనీలన్నీ బుడమేరు పరివాహక ప్రాంతంలోనే సాగాయి. అనంతరం కష్ణ డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టినా ప్రధాన ముంపు నివారణ పనులు జోలికి వెళ్లలేదు. ఇవన్నీ వెరసి మొన్నటి బుడమేరు ఉప్పొంగడానికి కారణమయ్యాయి. ఇదంతా ఎందుకంటే పాత చరిత్రను పనులను పరిశీలించి భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఖమమం మున్నేరు విషయంలోనూ ఇదే జరిగింది. నదీపరివాహక ప్రాంతాలను ఆక్రమించి కాలనీలు కట్టారు. కాల్వలను మూసేసారు. అదే పెద్ద శాపంగా మారింది. ఎప్పటి కప్పుడు వరదలపై నిపుణుల కమిటీలు ఇచ్చిన సూచనలు అమలులో నిర్లక్ష్యం కారణంగా ఇంతటి దుష్ఫలితాలు ఏర్పడ్డాయి.వరదలు వచ్చినప్పుడు మట్టి ఇసుకతో కూడి వస్తుంది. తరచూ వరదలకు డ్రెయిన్లు, కాలువలు, ఎగువ ప్రాంతంలో ఉన్న చెరువులు పూడికలు వేస్తున్నాయి. ఎప్పటికప్పుడు పూడిక తీస్తూ ఉండాలి. ఈనాడు ఉన్న పరిస్థితులలో బుడమేరు కొల్లేరు ముంపు నివారణకు అవసరమైన చర్యల కోసం నిపుణులతో కమిటీ వేసి తీసుకోవలసిన చర్యలను సమగ్రంగా రూపొందించాల్సి ఉంది. ప్రభుత్వం రాజకీయ పార్టీలు, అన్ని రైతు సంఘాలతో సమావేశం జరిపి అభిప్రాయాలు తీసుకోవలసి ఉంది. ఇవన్నీ పక్కాగా చేస్తేనే ఇకముందు మున్నేరు కావచ్చు..బుడమేరు కావచ్చు ఇబ్బంది కలగకుండా చూసుకోవచ్చు.పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ వల్ల చెరువులను కాలువలను మింగేస్తున్నాం. తరవాత అవి మనలను మింగేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా తరహాలో చర్యలకు ఉపక్రమించాలి. చెరువులను, శిఖాలను ఆక్రమించిన వారి అంతు చూడాలి. ఎంతటి వారైనా ఆక్రమణల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇదొక ఎత్తయితే తాత్కాలికంగా బాధితులను ఆదుకోవాలి. కాలువల సంరక్షణలో అవసరమైతే ఇప్పుడున్న ప్రాంతాలను తరలించాలి. శాశ్వతంగా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది.



## వరదలతో అంటువ్యాధుల ప్రమాదం

### పారిశుధ్య పనులకు పెద్దపీట వేయాలి

### సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం

ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో ప్రజల నిర్లక్ష్యం కారణంగా నగరం కంపు కొడుతోంది. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి గతంలో ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇటీవలి వరదల వల్ల ఉభయ గోదావరిజిల్లాల్లో అంటువ్యాధుల ప్రమాదం ఏర్పడింది. బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశు ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటిస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి

## కాలేయ వ్యాధులకు దూరంగా ఉండాలి




ప్రపంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు.కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# బిజెపి నాయకుల దిష్టిబొమ్మ దహనం



**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 20 క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పై బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బయటకు వస్తే రాహుల్ గాంధీ నీ చంపేస్తామని మీ నాన్న రాజీవ్ గాంధీ, నానమ్మ ఇందిరా గాంధీ కి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ప్రధాన మంత్రి మోడీ,హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, తన్వీవిందర్ సింగ్ ల దిష్టిబొమ్మలను దగ్నం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరువట్ల శ్రీనివాస్,ఎండి జమీల్, ఆకారం రమేష్,ఎండి ఆఫీస్,మంకు రమేష్,మంద తిరుమల్, బూడిద శంకర్, వడ్లూరి సునీల్,కుమార్ సట్ల సంతోష్,బుర్ర ఆంజనేయులు గౌడ్, సోత్కో ఉదయ్,రాచర్ల గణేష్,వడ్లకొండ రంజిత్, రాజేష్,మెండ భాస్కర్, మాయ లింగయ్య,మొగిలి రమేష్,జీవన్,బాకం రవి, వీరు,మహేష్,తిరుపతి, కనకయ్య,శ్రీనివాస్,రాజు, మల్లేష్,సంజీవ్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు పోషకాహారం ఆరోగ్య పరిరక్షణ గురించి సెమినార్







**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల జిల్లాలోని "మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో " జగిత్యాలలోని గొల్లపల్లి రోడ్,ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో పోషణ మాస కార్యక్రమములో భాగంగా విద్యార్థినులకు ఆరోగ్య సిబ్బంది ద్వారా రక్త హీనత పరీక్షలు చేసి రక్తహీనత గురించి అవగహన కల్పించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి .నరేష్ గారు మాట్లాడుతూ ముఖ్యంగా రక్త హీనత ను మరియు గర్భిణీలు, బాలింతలలో, కిషోర బాలికలలో రక్త హీనతను నివారించి , పిల్లల్లో పోషణ స్థాయిని పెంపొందించడానికి ప్రభుత్వము నిర్దిష్టమైన లక్ష్యాలతో పని చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లల్లో లోప పోషణను,ముఖ్యంగా కిషోర బాలికలలో రక్త హీనతను నివారించడానికి పోషణ మాసం అనే ఈ ప్రత్యేక కార్యక్రమము ద్వారా గ్రామ స్థాయిలో,మండల,జిల్లా స్థాయిలో ప్రత్యేకమైన కార్యక్రామాలు నిర్వహిస్తున్నామని చెప్పారు,మరియు అంగన్వాడి కేంద్రాల ద్వారా కూడా కిషోర బాలికల పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భవిష్యత్తులో ఆరోగ్యకరంగా ఉండాలంటే ఏ విధమైన పోషకాహారం తీసుకోవాలని వారికి అవగాహన కలిపించారు. ఈ సమవేశం తర్వాత అంగన్ వాడి టీచర్లు ఏర్పరిచిన ప్రత్యకమైన పోషక ఆహార ప్రదర్శనను అధికారులతో పాటు విక్షించారు. రక్త హీనత నివారించడానికి తయారు చేసిన కావలిసిన ఆహార పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. %×ఖీూ% మాత్రలు పిల్లలకు ఇచ్చారు.పరిశుభ్రతలో భాగంగా హ్యాండ్ వాష్ పద్ధతులు తెలిపారు. ఆ తర్వాత పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్, సిడిపివో మమత , మెడికల్ ఆఫీసర్లు స్వాతి, సౌమ్య , కాలేజీ ప్రిన్సపాల్ శ్రీలత,పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్, ఐసిడియస్ సూపర్ వైజర్లు,పోషణ అభియాన్ సిబ్బంది, మహిళ శక్తి కేంద్ర సిబ్బంది,బాలల పరిరక్షణ అధికారి సిబ్బంది, కళాశాల సిబ్బంది, ఏ యన్ ఏం లు,ఆశలు, హెల్త్ సూపర్ వైజర్,అంగన్ వాడి టీచర్లు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ పాయింట్లను పూర్తిగా ఎలిమినేట్ చేయాలి-రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఓపెన్ పాయింట్లను పూర్తిగా ఎలిమినేట్ చేయడంలో శానిటేషన్ అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో జీవీపీ ఎలిమినేషన్పై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలు, కాలనీల్లోని ఇంట్లోని చెత్త బయటకు రాకూండా చూడాలన్నారు. ప్రజలకు మరింత అవగాహన పెంచి ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ ఆటో కార్మికులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్కిల్ పరిధిలో 100 శాతం జీవీపీలను ఎలిమినేట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఏలకు, ఎస్-ఎస్లకు నెల టార్గెన్లను విధిస్తున్నామన్నారు. తూచా తప్పకుండా ఇచ్చిన టార్గెన్కు రీచ్ కావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎస్డబ్ల్యుఎం, ఎస్ఎస్లు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం-వైస్ చైర్మన్ నరేందర్రెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి పరచడంతో పాటు సమస్యలు లేకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైస్ చైర్మన్ నరేందర్రెడ్డి అన్నారు. శుక్రవారం 3వ వార్డు పంచవటి కాలనీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంధా ధశరథి కృష్ణమాచార్య పాపర్క్, పరిసర ప్రాంతాల్లో చెత్తను క్లీన్ చేయించారు. అనంతరం కాలనీ వాసులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అదేవిదంగా పందెం వాగు వాకింగ్ ట్రాక్ ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి వేశారు. కాలనీలో పర్యటించి డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. తదనంతరం వార్డు నెంబర్ 8 అల్కాపూర్ రోడ్ నెంబర్ 15లో రోడ్డుకి ఇరువైపులాల ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తచెదారాలు, వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రదీప్కుమార్, ఏఈఈ సంజయ్, కౌన్సిలర్ నవీన్, ఈఈ సంపత్, సంబంధిత అధికారులు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రంత ఎంతో అవసరం-నార్సింగి మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి

గండిపేట్(క్రైం మిర్రర్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యవంతంగా ఉంటారని నార్సింగి మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం గొల్లబావిలో ఉన్న వ్యర్థ పదార్థాలను, చెత్తను క్లీన్ చేయించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా స్వచ్ఛత సంస్కార్ అనే నినాదంతో పరిసరాలు పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జనార్థన్రెడ్డి, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు దాసు, సత్తయ్య, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మటన్, చికెన్ సెంటర్ల వారు వ్యర్థాలను రోడ్లపై వేయవద్దు-కమీషనర్ ప్రదీప్కుమార్




**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పర్యిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపి వేయాలని కమీషనర్ ప్రదీప్కుమార్ సూచించారు. శుక్రవారం స్వచ్ఛత హీ సేవా%-%2024 కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్ పరిధిలోని చికెన్, మటన్ షాపుల యజమాన్యంతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికెన్ వెస్ట్, మటన్ వెస్టేజ్ రోడ్లపైన పడ వేయకుండా అన్ని షాపుల యజమాన్యలను హెచ్చరిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించవద్దు అని చికెన్, మటన్ తీసుకునేందుకు వచ్చే వారు టిఫిన్ డబ్బాలు, జ్యూట్ బ్యాగులు తీసుకువచ్చేలా సూచించాలని తెలిపారు. ఎవరైనా వ్యర్థాలు రోడ్లపై వేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ శ్రీధర్, ఈఈ సందీప్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## పద్మపాని సొసైటీ కరీంనగర్ వారి అధ్వర్యంలో!

### లింకు వర్కర్ సమీరా అవగాహన సదస్సు నిర్వహించారు

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల జూనియర్ కాలేజి లో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ మరియు టి బీ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.సుఖ వ్యాధుల లక్షణాలు వాటి నివారణ మార్గాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థినీ విద్యార్థులు, కాలెజ్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు. కాలేజ్ సిబ్బంది. సూపర్వేజర్ సుదర్శన్ పాల్గనడం జరిగింది.

## ఏఐటీయూసీ సెమినార్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**గండిపేట్(క్రైం మిర్రర్):** కార్మికులంతా ఐక్యమత్యంగా ఉండి తమ హక్కుల సాధనకు పోరాడాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం యూనియన్ నాయకులు వెల్లడించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మున్సిపల్ కార్మికులతో కలిసి ఈ నెల 23వ తేదీన తుక్కుగూడ, 24వ తేదీన శంషాబాద్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం సెమినార్ గోడ పత్రికలను విడుదల చేశారు. సర్కిల్ పరిధిలోని మధుబన్ కాలనీ చౌరస్తా, నేతాజీనగర్ చౌరస్తా, ఉద్దంగడ్డ చౌరస్తా, గగన్పహాడ్లలో ఈ పోస్టర్ విడుదల కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ఉన్నప్పుడే తమ హక్కులను, సమస్యలను పరిష్కరించుకోగలుగుతామన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ-2024లో ప్రజలంతా భాగస్వాములు కావాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర




**గండిపేట్(క్రైం మిర్రర్):** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర సూచించారు. స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా అనే తీమ్తో శుక్రవారం ఉదయం స్లమ్ జేఎన్ఎన్ఆర్యూఎంలోని ప్రజలకు చెత్తను వేరు చేసి అందించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కమీషనర్ శరత్చంద్ర ముఖ్య అతిథిగా హజరైయ్యారు. 19వ డివిజన్ మైకెల్ కాలనీలో పార్క్ క్లీనింగ్ పనులను చేయించారు. కార్పొరేషన్ పరిధిలోని చికెన్, మటన్, చేపల వ్యాపారులతో సమావేశమై వ్యర్థాలను భద్రపరిచి చెత్త సేకరణ కార్మికులకు అందించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని వాటిని వాడకూడదని సూచించారు. ఇంట్లోని చెత్తతో పాటు వ్యర్థాలను ఆటో చెత్త కార్మికులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, ఎన్విరాల్మెంటల్ ఇంజనీర్ శ్రావణ బిల్ కలెక్టర్ నయీమ్, శానిటరీ జవాన్లు మల్లేష్, సుభాష యాదగిరి, నరేందర్, జగన్, శ్రీధర్, శ్రీనివాస్, రాము, కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.



# ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

### గ్రామస్థాయిలో సర్వే నిర్వహించి.. వరద బాధితుల కుటుంబాలను గుర్తించాలి

### గతంలో రెవెన్యూ వారు వరద బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### వరద బాధితులకు ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి

### తాహసిల్దార్ కార్యలయం ముందు ధర్నా

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ పార్టీ వరద బాధితుల పోరాట సంఘం




చర్ల, సెప్టెంబర్ 20, క్రైమ్ మిర్రర్: చర్ల మండలంలోని గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలు ప్రతి సంవత్సరం వరద ముంపుకు గురవుతుందడంతో ఆర్థికంగా నష్టపోవడంతో పాటు అనేక అవస్థలు పడుతున్నారు. మెరక ప్రాంతంలో ఇంటి స్థలం ఇవ్వాలంటూ గత సంవత్సర కాలంలో పలుమార్లు రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు వరద బాధితుల పోరాట సంఘం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీల ఆధ్వర్యంలో వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరద బాధితుల పోరాట సంఘం గౌరవ అధ్యక్షులు సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ గత సంవత్సరం నాటి ప్రభుత్వం ఉన్నప్పుడు వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని అనేక సందర్భాల్లో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఆ సందర్భంగా అధికారులు గ్రామస్థాయిలో సర్వే చేసి వరద బాధితులను గుర్తిస్తామని, అంతేకాకుండా ప్రభుత్వ భూమిని గుర్తించి వరదా బాధితులు అందరికీ మేరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వరద బాధితుల పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని, గత ప్రభుత్వం వరద బాధితుల సమస్య పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. ప్రభుత్వాలు మారాయి అధికారులు మారారు కానీ ఇప్పటివరకు రెవిన్యూ వారు ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని అన్నారు. గ్రామస్థాయిలో సర్వే జరగలేదు ప్రభుత్వ భూమిని గుర్తించలేదు వరద బాధితులకు ఇంటి స్థలం ఇవ్వలేదు ఈ నిర్లక్ష్యాన్ని వరద బాధితుల పోరాట సంఘం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఆనాడు వరద బాధితులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి వివిధ పార్టీలు ప్రజాసంఘాలు మేధావులు మద్దతు తెలిపారని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటంలో భాగస్వామ్యం అయ్యిందని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో వరద బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని మేము ఆశిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే గ్రామస్థాయిలో సర్వే నిర్వహించి వరద బాధితులను బాధిత కుటుంబాలను గుర్తించాలని ప్రభుత్వ భూమిని సర్వే చేసి బహిర్గత పరచాలని తద్వారా వరద బాధితులకు మేరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం దక్కేంతవరకు వరద బాధిత పోరాట సంఘం సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఈ విషయంలో వెనకడుగు వేసేది లేదని తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అధికారి మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని గ్రామస్థాయిలో సర్వే తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ నాయకులు కొండ కౌశిక్, చిమిడి సుజాత, చెన్నం మోహన్, ఎస్.కె మెహమదా, తన్నీరి లక్ష్మీ, రేగ ఆంధ్రయ్య, వరద బాధితులు గౌర్ల నాగమణి, కుమారి, సుశీల, ఈశ్వరి, పున్నారావు, దేవి, మంగవేణి, సరోజినీ, నాగమణి, కృష్ణవేణి, రాణి, విజయ, తిరుపతమ్మ, ఈశ్వరి, శ్రీలత, కమల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్..

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు గురి చేశాడని ఆయన అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నార్సింగి పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపరచారు. జానీ మాస్టర్‌కు 14 రోజుల పాటు కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. జానీ మాస్టర్‌పై ఫోక్సో యాక్టు కేసు నమోదు చేయడంతో జిల్లా కోర్టులో బెయిల్ అప్లై చేయనున్నట్లు తెలుస్తుంది. జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ!!

### మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు!!



**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల ఆర్యవైశ్యుల సమస్యలు విన్నపించారు. జిల్లా రేషన్ డీలర్ల సమస్యలు. విన్నపించరు.సమస్యల పరిష్కారానికి హామీ . ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న. ఎల్లంకి రమేష్. పాల్గొన్నారు

## కొల్కులపల్లిలో 8 మేకలు అపహరణ



**మాడ్గుల సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్)::** మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన నూనె సాలయ్య అనే నిరుపేద కుటుంబానికి చెందిన మేకల కాపరివి 8 మేకలు గురువారం రాత్రి అపహరణకు గురైనట్టు బాధితుడు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి ఇంటి ముందు ఉన్న పాకలో మేకల కట్టేసి నిద్రిస్తుండగా రాత్రి ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి దొంగిలించినట్టు బాధితుడు తెలిపాడు.ఈ విషయంపై శుక్రవారం మాడ్గుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.సంబంధిత పోలీస్ అధికారులు చొరవ చూపి న్యాయం చేయాలని బాధితుడు వేడుకుంటున్నాడు.మండలంలో తరచు దొంగతనాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత పోలీస్ అధికారులు నిఘా ఏర్పాటు చేసి శాంతి భద్రతల విషయంలో మండలంలో ఎక్కడ విఘాతం కలగకుండ చూడాలని మండల ప్రజలు పోలీసు అధికారులను వేడుకుంటున్నారు.

## ఓంకార్ యూత్ ఆధ్వర్యంలో లడ్డు వేలం

### విగ్నేశ్వరుని లడ్డుని 25 వేలకు దక్కించుకున్న వెంకటేష్, హంసమ్మ





**హయత్నగర్ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలంలో, అబ్దుల్లాపూర్ మెట్ గ్రామంలో ఓంకార్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలు జరుపుకున్నారు విగ్నేశ్వరుని చేతిలో ఉన్న మహా ప్రసాదం (లడ్డు)ని వేలం వేయగా వేలంలో పోటపోటీలో పాల్గొన్న యూత్ సభ్యులు చివరికి 25000 వేలకు వేలంలో లడ్డుని కైవసం చేసుకున్న సిల్వేరు వెంకటేష్ – హంసమ్మ దంపతులు వేలం పాటలో విగ్నేశ్వరుని లడ్డుని కైవసం చేసుకోవడం నా అదృష్టంగా బావి స్తున్నానని తెలిపారు. ఆ విగ్నేశ్వరుని ఆశీర్వాదం ఎప్పుడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.



## అనంతగిరి కొండలను అభివృద్ధి చేస్తా....!!

### సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల పత్రాలను పంపిణీ చేసిన స్పీకర్...!!

### త్వరలో లక్ష16 వేలు..తులం బంగారం ఇస్తాం....!!

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్...!!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మోమిన్ పేట్ మండల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో లబ్ధిదారులకు రూ.500లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గంలోని నందివాగు, సర్పంపల్లి,కొంశెట్టిపల్లి ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆయా ప్రాజెక్టులలో బోట్లు ఏర్పాటు చేసి దానికి తగిన సదుపాయాన్ని కల్పిస్తానని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని పేర్కొన్నారు.అనంతగిరి కొండలను కూడా అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. పంచాయతీ, ఆర్అండ్?బీ రోడ్లకు 600 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని,త్వరలోనే పనులు చేపడతామని చెప్పారు. మోమిన్ పేట్ మండలంలో 4100 మంది సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కు అర్హత పొందారని వివరించారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు వచ్చే నెల నుంచి లక్ష16 వేలు, తులం బంగారం ఇస్తామని అన్నారు. అధిక వర్షాలతో వంట నష్టం జరిగిన రైతులకు ఎకరాకు పదివేలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి, కాంగ్రెస్? పార్టీ మండల అధ్యక్షులు శంకర్, నరోత్తంరెడ్డి, మానయ్య, సిరాజుద్దీన్, ఎంపీఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే పుస్తెలతాడు అపహరణ...!!

### వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ లో ఘటన..!!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పట్టపగలే మహిళ మెడలో నుంచి దొంగలు పుస్తెలతాడు దొంగిలించారు. స్థానికుల సమాచారం మేరకు బొంరాస్ పేట్ మండలంలోని నాందర్ పూర్ గ్రామానికి చెందిన చిట్లపల్లి లక్ష్మి(లక్ష్మమ్మ) దుకాణం నుండి మధ్యాహ్నం రోడ్డుపై నడుచుకుంటూ ఇంటికి వెళ్తుంది.ఇదే సమయంలో గుర్తుతెలియని ముగ్గురు దుండగులు బైక్ పై వచ్చి ఆమెను చాకుతో బెదిరించి మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడును లాక్కెళ్లారు.దుండగులు పారిపోతున్న సమయంలో వారి నుంచి బ్యాగ్ కింద పడింది. అందులో వారికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. వారు మాట్లాడుకున్న భాష ఆధారంగా అంతరాష్ట్ర దొంగలుగా స్థానికులు అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న కోడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ రవూఫ్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.



## క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందన...

### విజిలెన్స్ అధికారులు రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు.

### ముడుపుల కోసమేనా కేసులు

### క్రైమ్ మిర్రర్ పత్రిక లో శుక్రవారం వార్త ప్రచురితం అయింది


క్రైమ్ మిర్రర్

ముడుపుల కోసమేనా కేసులు

ఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్న మిల్లర్లపై సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

వనపర్తిలో తూతూ మంత్రంగా పౌరసరఫరాల శాఖ ఇన్స్పెక్షన్లు

గడువు దాటని రైస్ మిల్లర్లపై కేసులు

20 Sep 2024 / Page 6
epaper.crimemirror.com

**వనపర్తి(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వనపర్తి జిల్లా లో జరుగుతున్న అక్రమాలకుస్పందించిన హైదరాబాద్ విజిలెన్స్ %డ% ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం వనపర్తి జిల్లాలోని రెండు రైస్ మిల్లుల్లో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. నిర్దేశించిన గడువు సమీపిస్తున్నా నేపథ్యంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ నుండి విజిలెన్స్%డ%ఎన్ఫోర్స్మెంట్ టీమ్ అధికారుల ఆధ్వర్యంలో వీపనగండ్ల గోవర్ధనగిరి గ్రామంలో ఉన్న గోపాల్ రెడ్డి ఇండ్రస్ట్రీట్ లో 62వేల బస్తాలు, వనపర్తి మండలం నాచహళ్లి లోని రిలీక్స్ ఇండ్రస్ట్రీట్లో 80 వేల బస్తాలు వేరు వేరుగా తనిఖీ నిర్వహించగ ధ్యానం బస్తాలు లేనందున కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయం పై సివిల్ సప్లై డిఎం ఇర్ఫాన్ కు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫోన్ చేయగా ఫోన్లో అందుబాటులోకి లేదు...

# లడ్డూ తయారీ వార్తలు కలచి వేసాయి

### నిజానిజాలు నిగ్గు తేల్చాలని సిఎం చంద్రబాబును  కోరా

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు వెల్లడి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీ విషయంలో వస్తున్న వార్తలు తనను ఎంతగానో కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఫోన్లో మాట్లాడినట్టు వెంకయ్యానాయుడు 'ఎక్స్'లో పోస్టు చేశారు. తిరుమల శ్రీవారు కోట్లాది భక్తుల ఇలవేల్పు. ఆ స్వామి ప్రసాదం ప్రతి భక్తుడు ఎంతో పవిత్రంగా స్వీకరిస్తారు. వారి ఆత్మీయులకు కూడా శ్రీవారి ఆశీస్సులు ఈ ప్రసాదం ద్వారా లభించాలని పంచటం మన పెద్దల నుంచి ఆచారంగా వస్తోంది. ఇంతటి ఆధ్యాత్మిక విశిష్టత ఉన్న శ్రీవారి ప్రసాదం విషయంలో నాణ్యతతో పాటు పవిత్రత మరింత కీలకం. అలాంటి పవిత్రతకు భంగం కలిగించే చిన్నపాటి దోషమైనా క్షమార్హం కాదు.



# నెయ్యిలో కల్తీ ఉన్నట్లు గుర్తించాం

### పోటులో కూడా తయారీదారులు చెప్పారు

### గుజరాత్‌లో పరీక్షలకు పంపాక తెలుసుకున్నం

### కల్తీ నెయ్యిపై టిటిడి ఇవో శ్యామలరావు వివరణ

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న వేళ తితిదే ఈవో శ్యామలరావు స్పందించారు. శ్రీవారి లడ్డూ నాణ్యతపై కొంత కాలంగా ఫిర్యాదులు వస్తున్నాయి. నాణ్యతపై పోటు సిబ్బందితో మాట్లాడాను. వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. లడ్డూ నాణ్యతగా ఉండాలంటే.. నెయ్యి నాణ్యంగా ఉండాలని చెప్పారు. నెయ్యి నాసిరకంగా ఉందని గుత్తేదారుకు చెప్పాం. నెయ్యిలో నాణ్యతా లోపాన్ని నేను కూడా గమనించాను. నెయ్యి నాణ్యత నిర్ధారణకు తితిదేకు సొంత ప్రయోగశాల లేదు. నెయ్యి నాణ్యతపై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదు. నాణ్యత నిర్ధరణ కోసం బయట ల్యాబ్స్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి. రూ.411కే కిలో నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరు. మేం హెచ్చరించిన తర్వాత గుత్తేదారులు నాణ్యత పెంచారు అని ఈవో తెలిపారు. నాలుగు ట్యాంకర్లలో నెయ్యిని జులై 6న.. 10 ప్రయోగశాలలకు పంపాం. నెయ్యి నాణ్యత నిర్ధరణ కోసం ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపాం. ఎన్‌డీడీబీ చాలా ప్రముఖమైనది గుజరాత్‌లోని ఆనంద్‌లో ఉంది. ల్యాబ్ పరీక్షల్లో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్టు నివేదికలు వచ్చాయి. వారంలో ల్యాబ్ నివేదికలు రెండు విభాగాలుగా ఇచ్చారు. నెయ్యి నాణ్యత 100 పాయింట్లకు బదులు 20 పాయింట్లే ఉంది. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్టు ఎన్‌డీడీబీ తేల్చింది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగింది. నెయ్యి కల్తీ అయ్యిందని తేలిన వెంటనే చర్యలకు ఉపక్రమించాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశాం. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. నెయ్యి కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం తితిదే చరిత్రలో ఇదే తొలిసారని ఈవో శ్యామలరావు చెప్పారు.

## భక్తుల మనోభావాలతో చెలగాటం

### తిరుమల శ్రీవారిలడ్డూ కల్తీపై రఘురామ

**భీమవరం, (క్రైమ్ మిర్రర్):** వైకాపా హయాంలో శ్రీవారి భక్తుల్ని స్టూవర్ట్‌పురం దొంగల్లా దోచుకున్నారని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ధ్వజమెత్తారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసినందుకు జగన్‌ను ఆ వెంకటేశ్వరస్వామే ఓడించారని వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లలో భగవంతుడిని భక్తుడికి దూరం చేయడం ఎలా అనే క్రిమినల్ ఆలోచనలతోనే బోర్డు నడిచింది. శ్రీవారి లడ్డూ తయారీ కోసం ఉపయోగించిన పదార్థాలలో జంతువుల కొవ్వు ఉన్నట్టు పరీక్షల్లో నిర్ధరణ అయింది. భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిసి కూడా సీఎం చంద్రబాబు చెప్పక తప్పని పరిస్థితి. తిరుమలలో భక్తులకు ఉచితంగా మంచినీటి సీసాలు అందజేయాలి. అద్దెగదుల ధరలు తగ్గించాలి. వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలు ఏ ప్రభుత్వానికైనా ముఖ్యమే. తిరుమల కొండపై భక్తులకు సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలి. ఇదే విషయాన్ని సీఎం, దేవాదాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తా. తితిదే బోర్డు ఏర్పడక ముందే తిరుమలకు వెళ్తే.. ఈవోను కలిసి వివరిస్తా‘ అని రఘురామకృష్ణరాజు తెలిపారు.

# ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో'

# ప్రజలకు చేరువగా ఉండాలని అధికారులకు సూచన

### ప్రకాశంలో ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

### గత ప్రభుత్వానికి..మాకు తేడా చూడండి

### జగన్ లాంటి సిఎంను తాను జన్మలో చూడలేదు

### కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వెల్లడి




**ఒంగోలు, (క్రైమ్ మిర్రర్):** ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో సీఎం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో జగన్ పర్యటనలో పరదాలు కట్టేవారు. డ్వాక్రా సంఘాల మహిళలను లాక్కుని వచ్చేవారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి. వైకాపాని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అందుకే గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పింఛన్ అందిస్తున్నాం అని వివరించారు. ఇదిలావుంటే వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చాలామంది ముఖ్యమంత్రులను చూశానని.. కానీ జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోనని అన్నారు. ప్రకాశం జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వస్తున్నాడంటే దారి వెంట చెట్లు మొత్తం కొట్టేసేవారని, పరదాల మాటున వచ్చేవారని విమర్శించారు. రోడ్డు మొత్తం ట్రాఫిక్ ఆగిపోయేదని చెప్పారు. గతంలో ఎన్నడూ చూడనివిధంగా కూటమికి విజయం కట్టబెట్టారని అన్నారు. జగన్ సభలకు డ్వాక్రా మహిళలను లాక్కుని వచ్చేవారని ఆరోపణలు చేశారు.మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి ఉండేదని తెలిపారు. 'మేము, మా మిత్రుడు పవన్ కళ్యాణ్, మోదీ పరిపాలనలో ఎలా ఉందో మీరే చూడొచ్చు. ఈ 100 రోజులు పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవాలని మీ దగ్గరకు వచ్చాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మా ప్రభుత్వం 4 వేల పెన్షన్ ఇస్తుంది. ప్రతీ ఒక్క ఇంటికి లాభం కలగాలని ఆలోచన చేశాం. మొదటగా పెన్షన్ ఇచ్చింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు‘ అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. తాను మొదటిసారి సీఎం అయిన తర్వాత 75 రూపాయలకు పెన్షన్ పెంచా. ఇప్పుడిచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు నేనే పెంచా. ఉద్యోగులకు సెలవులు వచ్చినా జీతాలు ఇచ్చాం. ప్రతీ నెలకు ఒకసారి అధికారులు మీ ఇళ్లకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా ప్రణాళిక చేశాను. నేను వెళ్లి పరిశీలించి ఇళ్ల వద్ద వారి సమస్యలు తెలుసుకున్నా. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడ్డ పఠాన్ కాజావలి కుటుంబానికి ఆదుకుంటాం. గాడి తప్పిన పాలనను గాడిలో పెడతామని మమ్మల్ని గెలిపించారు. అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు. పేదల పట్ల ఉదారంగా ఉంటా.. అధికారులు తప్పులు చేస్తే వదిలిపెట్టను. జగన్ శిష్యులు కొందరికి ప్రభుత్వం అంటే లెక్కలేనితనం ఉంది. ఎదురుదాడి చేస్తే భయపడతారనుకుంటున్నారు. ఎదురుదాడి చేస్తే భయపడను.. తాటతీస్తానని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# హీరోయిన్ జెత్వానీ కేసు

### వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ అరెస్ట్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** హీరోయిన్ జెత్వానీ కేసులో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ను ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. జెత్వానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదైన తర్వాత ఆయన పరారయ్యారు. తన ఫోన్ స్విచ్చాఫ్ చేసి.. తన స్నేహితుడి ఫోన్ ఉపయోగిస్తున్నారు. ఈ ఫోన్ పై నిఘా పెట్టిన పోలీసులు ఆయన డెహ్రాడూ÷-న్ లో ఉన్నట్లుగా గుర్తించారు. అక్కడకు వెళ్లి అరెస్టు చేసి తీసుకు వస్తున్నారు. ముంబైకి చెందిన హీరోయిన్ జత్వానీని గత ఫిబ్రవరిలో అరెస్టు చేశారు. తన పొలాన్ని అక్రమంగా అమ్మడానికి ప్రయత్నించిందని.. వేరే వ్యక్తి దగ్గర ఫోర్జరీ డాక్యుమెంట్లు ఇచ్చి రూ. ఐదు లక్షలు తీసుకుని ఒప్పందం చేసుకుందని కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు పెద్ద ఎత్తున పోలీసుల టీం మంబై వెళ్లింది. రెండు రోజుల పాటు నిఘా పెట్టి ఆమె కుటుంబం మొత్తాన్ని అరెస్టు చేసి తీసుకు వచ్చారు. చిన్న చిన్న నేరాల్లోనే ప్రెస్ మీట్లు పెట్టే పోలీసులు ముంబైలో టెర్రరిస్టు తరహాలో అరెస్టు చేసి తీసుకు వచ్చిన హీరోయిన్ జత్వానీ విషయాన్ని మాత్రం బయటకు తెలియనివ్వలేదు. దాదాపుగా నెలన్నర తర్వాత ఆమెకు బెయిల్ రావడంతో ముంబైకి వెళ్లారు. ప్రభుత్వం మారిన తర్వాత ముంబై నటిని విజయవాడ పోలీసులు వేధించినట్లుగా ఆరోపణలు వచ్చాయి. మీడియాలో ఈ వార్తలు రావడంతో.. ముంబై నటి జత్వానీ స్పందించారు. విజయవాడ పోలీసులు తన విషయంలో వ్యవహరించిన విధానాన్ని మీడియా ముందుకు వచ్చి చెప్పారు. తర్వాత విజయవాడకు వచ్చి తనపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ప్రాథమిక దర్యాప్తు జరిపిన పోలీసులు.. జత్వానీ పై కేసు పెట్టక ముందే .. అరెస్టు చేయడానికి ఏర్పాట్లు చేశారని గుర్తించారు. అలాగే కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు కూడా తప్పుడుదేనని గుర్తించారు. కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదులో .. పొలాన్ని అమ్మకానికి పెట్టిందని చెప్పిన వ్యక్తులు .. తమకు అసలు జత్వానీనే తెలియదని పోలీసులకు చెప్పారు.




# అక్టోబర్ 1 నుంచి ధాన్యం కొనుగోళ్లు

### 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు

### మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీలో రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అక్టోబర్ 1 నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. 10 జిల్లాల జాయింట్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రైతుల భరోసా కేంద్రాల్లో పనిచేసే సిబ్బందితో చర్చించామ న్నారు. ముందస్తుగా లారీలను, గన్ని బ్యాగులకు ఇబ్బందులు లేకుండా సిద్ధం చేశామన్నారు మంత్రి నాదెండ్ల. ప్రతి వాహనానికి జీపీఎస్ అనుసంధానం చేస్తున్నట్లు నాదెండ్ల చెప్పారు. మరోవైపు ప్రభుత్వం వంద రోజుల పాలనపై జగన్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి నాదెండ్ల. నిజంగా జగన్‌మోహన్‌రెడ్డికి నిజాయితీ ఉంటే రబీ పంటను కొనుగోలు చేసి 1674 కోట్లు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 30రోజుల్లో రైతులకు చెల్లించాల్సిన 1674 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమచేశామన్నారు. వరదలతో నష్టపోయిన రైతులకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్నిమూడు నాలుగు రోజుల్లో అందిస్తామన్నారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.. సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఏమాత్రం తగ్గకుండా సీఎం చంద్రబాబు అధ్యక్షతన కష్టపడుతున్నామని నాదెండ్ల అన్నారు.

# ఆద్య ముచ్చట తీర్చిన పవన్ కళ్యాణ్

### కుమార్తెకు కానుకగా కలంకారీ వస్త్రాలు, బ్యాగులు

### కానుకలుగా ఇక ఇవే ఇవ్వాలని అధికారులకు ఆదేశం

**అమరావతి,`(క్రైమ్ మిర్రర్):** ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన కుమార్తె ఆద్య ముచ్చటను తీర్చారు. లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను పవన్ కళ్యాణ్, ఆయన కుమార్తె ఆద్య తిలకించారు. అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ఆద్య ముచ్చటపడ్డారు. కూతురి ఆసక్తిని గమనించిన పవన్.. వెంటనే ఆ కళాకృతులను కొనుగోలు చేశారు. వివిధ రకాల బ్యాగ్, బొమ్మలు కొనుగోలు చేసి తన కుమార్తెకు కానుకగా పవన్ కళ్యాణ్ ఇచ్చారు. లేపాక్షి సంస్థకు చెందిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలను పవన్ కళ్యాణ్ శుక్రవారం పరిశీలించారు. అతిథుల గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా బ్జడెట్ ఉంటుంది. పవన్ కళ్యాణ్ తన శాఖకు కేటాయించిన సంబంధిత బడ్జెట్ నుంచి 40 శాతం మాత్రమే తీసుకొని మిగిలిన 60 శాతం తన సొంత సొమ్మును కలుపుకుని కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధం చేయాలని తన పేషీ అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. తద్వారా రాష్ట్ర కళాసంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఎంపిక చేసిన వాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి వాటిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్ర, అందులో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉంచాలని పవన్ సూచించారు. అతిథుల గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా ఇచ్చే బ్జడెట్‌లో 40 శాతం మాత్రమే తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన 60 శాతం సొంత సొమ్ముతో కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధం చేయాలని పేషీ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.



# ఓటీటీలో 'పేకమేడలు'



పేరున్న యాక్టర్స్ లేకపోవడం వల్ల కొన్ని సినిమాలు బాగున్నప్పటికీ జనాలకు సరిగా రీచ్ కాలేకపోతాయి. అలాంటి వాటిలో కొన్నాళ్ల క్రితం తెలుగులో రిలీజైన 'పేకమేడలు' ఒకటి. 'బాహుబలి' ఫేమ్ నటుడు రాకేశ్ వర్రే నిర్మించిన ఈ మూవీలో తమిళ నటుడు వినోద్ కిషన్ హీరోగా నటించాడు. ఇప్పటికే ఓ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుండగా.. తాజాగా మరో ఓటీటీలోకి ఎలాంటి హడావుడి లేకుండా వచ్చేసింది. జూలై 19న 'పేకమేడలు' సినిమా థియేటర్లలోకి వచ్చింది. అయితే అదే రోజు మరికొన్ని మూవీస్ రిలీజ్ కావడంతో దీనికి బిగ్ స్క్రీన్‌పై సరైన ఆదరణ దక్కలేదు. లో బడ్జెట్ మూవీ కావడంతో జనాలకు సరిగా రీచ్ కాలేకపోయింది. కానీ ఇందులో ఫ్యామిలీ ఎమోషన్స్ బాగున్నాయని చూసిన చాలామంది మెచ్చుకున్నాడు. అలానే రిలీజైన నెలలోనే ఈటీవీ విన్ ఓటీటీలోకి వచ్చింది. ఇప్పుడు మాత్రం సైలెంట్‌గా అమెజాన్ ప్రైమ్ ఓటీటీలోకి వచ్చేసింది. లక్ష్మణ్ (వినోద్ కిషన్) ఇంజినీరింగ్ పూర్తి చేసి రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. డీల్ సెట్ లక్షల్లో డబ్బు వస్తుందని ఆశపడుతుంటాడు. కానీ ఒక్క డీల్ కూడా సక్సెస్ కాదు. కుటుంబ బాధ్యతల్ని పట్టించుకోకుండా భార్య సంపాదనపై జల్సాలు చేస్తుంటాడు.



# నవ్వు లేని రోజు వృథా అంటున్న వెంకటేశ్

అగ్ర నటుడు వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. శిరీష్ నిర్మాతగా దిల్‌రాజు సమర్పణలో రూపొందుతోన్న ఈచిత్రం పొల్లాచ్చిలో భారీ షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది. నెలరోజులకు పైగా జరిగిన ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై పాటలు, యాక్షన్ పార్ట్‌తో కూడిన కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. వినాయకచవితి పర్వదినం సందర్భంగా సెట్‌లోని ఆహ్లాదకరమైన వాతావరణం చూపించే గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. అనే చార్లీ చాప్లిన్ కోట్ సూచిస్తూ నటీనటుల మధ్య ఆనందాన్ని, స్నేహాన్ని ఈ వీడియోలో ఆవిష్కరించారు. వెంకటేష్ సంప్రదాయ దుస్తుల్లో కళ్లద్దాలతో కనిపించగా, ఐశ్వర్యరాజేష్ ఆయన భార్య భాగ్య పాత్రలో, క్లాసిక్ చీరలో దర్శనమిచ్చింది. అలాగే మీనాక్షి చౌదరి ఎక్స్‌లవ్ పాత్రలో మోడ్రన్ అవతార్‌లో కనిపించింది. మున్నార్ దగ్గర ఇంటర్వెల్ సీక్వెన్స్ చిత్రీకరించామని, సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, వీటీ గణేశ్, మురళీధర్‌గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణం: శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్.

## రజనీకాంత్ వేట్టాయాన్‌లో తొలిపాట విడుదల.. ఏఐతో వాసుదేవన్ గాత్రం రీ క్రియేట్..

దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న మూవీ వేట్టాయాన్‌ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, రానా, ఫహాద్ ఫాజిల్, మంజు వారియర్, రితికా సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో వేట్టయాన్ సినిమాలోని తొలి పాట మనసిలాయో(లిరికల్ వీడియో)ను సోమవారం విడుదల చేశారు. చెన్నైలో జరిగిన ఓ బూటకపు ఎన్‌కౌంటర్ ఇతివృత్తగా ఈ సినిమాను రూపొందించారు. ఈ పాట కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో దివంగత గాయకుడు మలేషియా వాసుదేవన్ గాత్రాన్ని రీ క్రియేట్ చేశారు. దీప్తి సురేశ్, యుగేంద్రన్, అనిరుధ్ ఈ పాటను ఆలపించారు.

# విఫల ప్రేమకథ.. బ్రేకప్ నిజంగా చాలా బాధాకరం: తమన్నా

ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన విఫల ప్రేమకథల గురించి గుర్తుచేసుకుంది మిల్కీబ్యూటీ తమన్నా. ఆమె హృదయం ఇప్పటికి రెండు సార్లు ముక్కలైందట. ఈ విషయంపై తమన్నా మాట్లాడుతూ 'బ్రేకప్ నిజంగా చాలా బాధాకరం. అది అనుభవించిన వారికే తెలుస్తుంది. నా జీవితంలో రెండుసార్లు బ్రేకప్‌ని ఎదుర్కొన్నాను. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదురైంది. జీవితంలో ఏదోఒకటి సాధించాలనేది నా అభిమతం. ఓ వ్యక్తికోసం లక్ష్యాన్ని వదులుకోవడం నచ్చలేదు. ఆ కారణంలో ఓ బంధం తెగిపోయింది. అది జరిగిన కొన్నేళ్ల తర్వాత ఓ వ్యక్తిని ఇష్టపడ్డా. అతనితో కొంతకాలం రిలేషన్లో ఉన్నా. అతను మాట్లాడితే అబద్ధాలే. అనవసరంగా అబద్ధాలాడేవాళ్లంటే నాకు అసహ్యం. తను నాకు సెట్ కాదని మనసు చెప్పింది. దాంతో అతడ్ని కట్ చేయక తప్పలేదు.' అని గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంది.





# ఆ వార్తలే నిజమయ్యాయి..

## విడాకులు ప్రకటించిన స్టార్ హీరో



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ జయం రవి ఈ కోలీవుడ్ స్టార్ యాక్టర్ తన సతీమణి ఆర్తితో విడాకులు తీసుకుంటున్నాడంటూ కొంతకాలంగా నెట్టింట చక్కర్లు కొడుతున్న వార్తలు నిజమయ్యాయి. తన సతీమణితో 15 ఏండ్ల వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ విడాకులను ప్రకటించాడు జయం రవి. వ్యక్తిగల కారణాలు, కీలక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కఠిన నిర్ణయం తీసుకున్నాం. ప్రతీ ఒక్కరూ మా ప్రైవసీని గౌరవిస్తారని విజ్ఞప్తి చేస్తున్నానని సోషల్ మీడియాలో ఓ సందేశాన్ని జయం రవి అందరితో పంచుకున్నాడు .ప్రముఖ టెలివిజన్ ప్రొడ్యూసర్ అయిన సుజాత విజయ కుమార్ కూతురు ఆర్తి. జయం రవి-ఆర్తికి ఇద్దరు కుమారులు. జయం రవి చివరగా పొన్నియన్ సెల్వన్ 2తో సక్సెస్ అందుకున్నాడు. ఈ సినిమా తర్వాత వచ్చిన చిత్రాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయాయి. జయం రవి ప్రస్తుతం మూడు సినిమాల్లో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి.

# ఒకే ఫ్రేమ్‌లో సందీప్ రెడ్డి వంగా, జూనియర్ ఎన్టీఆర్



అర్జున్ రెడ్డి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు సందీప్ రెడ్డి వంగా తొలి సినిమాతోనే నెట్టింట హాట్ టాపిక్‌గా మారాడు. ఇక రణ్‌బీర్‌కపూర్‌తో తెరకెక్కించిన యానిమల్ వసూళ్ల వర్షం కురిపించింది. ఈ క్రేజీ డైరెక్టర్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి ఉన్న ఫొటో ఒకటి ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. తారక్ నటించిన దేవర ట్రైలర్‌ను సెప్టెంబర్ 10న గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా, తారక్ చర్చించుకుంటున్న స్టిల్ చూసిన మూవీ లవర్స్.. ఏంటీ ఈ ఇద్దరు సినిమాకు ఏమైనా ప్లాన్ చేస్తున్నారా..? అంటూ మాట్లాడుకుంటున్నారు. అయితే ఈ క్రేజీ సెలబ్రిటీల కలుసుకోవడం వెనుక సీక్రెట్ ఏమీ లేదని.. ఇద్దరిదీ కేవలం సరదా డిస్కషన్ మాత్రమేనని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే అభిమానులు మాత్రం అర్జున రెడ్డి దర్శకుడు తారక్ కోసం సెన్సేషనల్ స్టోరీ రాయాలని భావిస్తుండగా.. మరి రానున్న రోజుల్లో ఈ ఇద్దరి కాంబోలో సినిమా ఏమైనా వస్తుందేమో చూడాలి.కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న దేవర రెండు పార్టులుగా రాబోతుండగా.. పార్టు 1 సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్, ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ చాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# క్యూరియాసిటీ పెంచుతోన్న సుధీర్ బాబు.. మా నాన్న సూపర్ హీరో ఫస్ట్ లుక్

ఈ ఏడాది హరోంహర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్‌బాబు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఇప్పటికే ఫాదర్స్ డేసందర్భంగా రిలీజ్ చేసిన ప్రీలుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ షేర్ చేశారు. చేతక్ బండిపై కూరగాయలు తీసుకెళ్తున్న సుధీర్ బాబు, స్కూల్‌కెళ్తున్న చిన్నారికి షేక్ హ్యాండ్ ఇవ్వడం ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లూసర్' వెబ్‌సిరీస్ ఫేం అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్, సీఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో విభిన్న కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించబోతున్నామని ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు దర్శకుడు. ఈ మూవీలో సాయిచంద్, షాయాజీషిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, హర్షిత్ రెడ్డి ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జై క్రిష్ సంగీతం అందిస్తుండగా..సునీల్ బలుసు నిర్మిస్తున్నారు.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.